

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 75 ఎడిటర్ : జి.రాజేష్ గురువారం 11 జూన్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


## మాటలతో కాకుండా చేతలతో

# అభివృద్ధి చేసి చూపాం




- పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం
- 12 ఏళ్లుగా కాంగ్రెస్ పాపాలను కడుక్కుంటూ వస్తున్నాం
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థల ధ్వంసం...వేలకోట్ల కుంభకోణాలు
- 2014కు ముందు..ఇప్పుడు దేశ పరిస్థితిని ప్రజలు గమనించాలి
- 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం
- 12 ఏళ్లు ప్రధానిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల భేటీలో ప్రధాని మోదీ ప్రసంగం

న్యూఢిల్లీ, ఐఎన్‌బిటైమ్స్

కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక సమస్యలు ఉండేవని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మార్పులు తెచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందన్న ఆయన.. దేశాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు ప్రధాని మోదీ హాజరై ప్రసంగించారు.

మిగతా 2లో

### ఆన్ లైన్ లో ప్రభుత్వ సేవల వినియోగానికి ప్రత్యేక యాప్

- రూరల్ అన్న క్యాంటీన్లనూ సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రతిరోజూ తాగునీటి శాంపిళ్లు తీయాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



# దేశం కోసం ఏర్పడ్డదే ఎన్‌డిఎ

- జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పాలన
- దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేసిన మోడీ
- ఎన్‌డిఎ పక్షాల భేటీలో మోడీని అభినందించిన బాబు



మిగతా 2లో

### భారతీరాజా భౌతిక కాయం వద్ద

## సిఎం విజయ్ నివాళి


- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి
- భారతీరాజా తుది వీడ్కోలుకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



2లో

## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

- అక్కడి కి రావద్దంటే..మీ జాగీరా అనడంలో తప్పేముంది
- ఉత్తర,దక్షిణ్యాది విభేదాలు దేశానికి ప్రమాదకరం
- మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. న్యూఢిల్లీ, ఐఎన్‌బిటైమ్స్

## భద్రతా లోపాల వల్లే స్టీల్ ప్లాంట్ ప్రమాదం

### కార్మికులను తగ్గించడంతో పెరిగిన పనిభారం

### బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ- ప్రభుత్వం నిర్లక్ష్యంపై మండిపాటు

విశాఖపట్టణం,ఐఎన్‌బిటైమ్స్

స్టీల్ ఫ్యాక్టరీలో ఇటీవల జరిగిన ప్రమాదానికి రా మెటీరియల్ లోపాలు, భద్రతా ప్రమాణాలు పాటించక పోవడమే కారణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. బుధవారం విశాఖను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. లిక్విడ్ స్టీల్ బ్లాస్ట్ కావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో

మిగతా 2లో





## ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకు మాత్రమే

- రౌడీలు, గూండాల పట్ల కఠినంగానే వ్యవహరిస్తాం
- గంజాయి సాగు చేస్తే రైతు సంక్షేమ పథకాలు నిలుపుదల
- సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం
- రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టీకరణ

మిగతా 2లో

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం
- మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము



### విశాఖ స్టీల్‌ను ముంచే

## కుట్ర చేసిన జగన్

- ఆనాడు పోస్కోతో కుమ్మక్కయి మూసివేతకు యత్నాలు
- ఇప్పుడు ప్రేమ ఒలకబోస్తున్న తీరు దారుణం
- విశాఖ ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి



2లో

INB TIMES
తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper
గురువారం 11- 06- 2026

# మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చేసి చూపాం




ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన దేశప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలకు ఈ విజయం దక్కుతుందన్న ఆయన.. దేశ రాజకీయాల్లో నేడు చారిత్రకమైన రోజుగా అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరిగాయి. అభివృద్ధి రేటు దారుణంగా ఉండేది. మేం వచ్చాక రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. ఇంటర్నెట్ వాడేవాళ్ల సంఖ్య 25 కోట్ల నుంచి వంద కోట్లకు పెంచాం. భారత్ 2014కు ముందు.. ఇప్పుడెలా ఉందో గమనించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పెను మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలి. కేవలం 12 ఏళ్లలోనే ఇన్ని మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు, కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

గతంలో 370 ఆర్టికల్ అంటేనే భయపడేవారు.. మేం రద్దు చేశాం. గతంలో ఉగ్రవాదం పేరు చెబితే భయపడేవారు. మేం వచ్చాక దాడులు చేశాం. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలో వస్తోన్న పెనుమార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. తమ హయాంలో స్థిరమైన పాలనతో అభివృద్ధి వేగవంతం అయిందని వెల్లడించారు. 2014కి ముందు దేశంలో ఎంతో అస్థిరత ఉందని తెలిపారు. 2014 తర్వాత దేశ రూపురేఖల్లో అనేక మార్పులు తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎన్డీఏపై దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నివర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా నడు స్తున్నామని పేర్కొన్నారు. గతంలో దశాబ్దాలపాటు జరిగే అభివృద్ధి.. ఇప్పుడు కేవలం నెలల వ్యవధిలోనే జరుగుతోందని వివరించారు.మ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఆదరించారని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్‌లో అందరూ భాగస్వాములయ్యారని వెల్లడించారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. కరోనా లాంటి సంక్షోభాన్ని అధిగమించామని ఉద్ఘాటించారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. తాము లెక్కలు మాత్రమే చెప్పడం లేదని.. ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పాలసీలు ఉంటాయని వివరించారు. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారత్‌లో 7.7శాతం వృద్ధి రేటు ఉందని పేర్కొన్నారు.

సామాన్యులపై భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వృద్ధిరేటు కంటే ఎన్డీఏ హయాంలోని 12 ఏళ్లలో వృద్ధిరేటు తేలిపోయిందని అన్నారు. దేశంలో మావోలను అంతం చేశామని తెలిపారు.

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

న్యూఢిల్లీ,జూన్10 ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు.

ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు ఇవని తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.

## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

న్యూఢిల్లీ,జూన్ 10 కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని.. విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు.

## అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు

**<u>ప్రధాని మోడీకి చంద్రబాబు కృతజ్ఞతలు</u>**

అమరావతి,జూన్10 అమరావతిలో సీజీపీవోఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలను మరింత బలోపేతం చేస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆయా విభాగాల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి ప్రోత్సాహకంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. రాజధాని నగరానికి అవసరమైన పరిపాలనా మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. కే చోట అనేక కేంద్ర కార్యాలయాలు ఉండటంతో పని తీరులో వేగం, సౌలభ్యం పెరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సుస్థిరమైన, ఆధునిక ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు ఇది మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. ఏపీలో ప్రపంచ స్థాయి ప్రజా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుంచి అందుతున్న మద్దతుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## దేశం కోసం ఏర్పడ్డదే ఎన్‌డిఎ

న్యూఢిల్లీ,జూన్10: దేశాభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి.. ప్రధాని మోదీ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో నిర్వహించిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధానిగా 12 ఏళు పూర్తి చేసుకున్న మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచదేశాల్లో భారత్ గౌరవాన్ని మోదీ పెంచారని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధికి కూడా కేంద్రం పూర్తిగా మద్దతిస్తోందన్నారు. ఎన్డీయే ఏర్పడింది ఎన్నికల కోసం కాదు.. దేశం కోసం. అధికారం కోసం కాదు.. జాతీయ ప్రయోజనాల కోసం. రాష్ట్రాల్లో ఎన్డీయే సాధిస్తున్న వరుస విజయాలే మా పనితీరుకు సాక్ష్యం.

బిహార్, అస్సాం, పుదుచ్చేరిలో ప్రజలు మళ్లీ మాకు పట్టం కట్టారు. ఆయా రాష్ట్రాల్లో ఈ విజయాలు.. సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు. బెంగాల్.. మళ్లీ దేశానికి మార్గదర్శకంగా నిలిచే రోజు దగ్గర్లోనే ఉంది. ప్రాచీన జ్ఞానం, డిజిటల్ పాలన, ఆవిష్కరణలే భారత్‌కు అతిపెద్ద బలం. అడ్డంకులు తొలగించి, స్పష్టమైన విధానాలతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతి భారతీయుడి మనోభావాలు అర్థం చేసుకున్న నాయకుడు.. మోదీ అని చంద్రబాబు అన్నారు. ప్రధానిగా మోదీ గత 12 ఏళ్ల ప్రయాణం... భారత ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు.

## భద్రతా లోపాల వల్లే స్టీల్ ప్లాంట్ ప్రమాదం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. 14 నెలల క్రితం స్టీల్ ఎ÷-లాంట్‌లో ప్రాణాలు కోల్పోయిన మాస్టర్ టెక్నీషియన్ పెంటయ్య కుటుంబానికి ఇప్పటికీ పరిహారం అందలేదని జగన్ ఆరోపించారు. పరిహారం గురించి అడిగితే ఫైలు పోయిందని సమాధానం ఇచ్చారని విమర్శించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించిన ఆయన, బాధిత కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని జగన్ గుర్తుచేశారు. ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రానికి రెండు లేఖలు కూడా రాశామని అన్నారు. ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, కార్మికుల పక్షాన నిలిచింది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. విశాఖలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా ఈ అంశంపై గట్టిగా కోరినట్లు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌లో గత రెండేళ్లలో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయిందని జగన్ ఆరోపించారు. ఒకప్పుడు 28 వేల మంది ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం సుమారు 10,500 మందిని తొలగించారని చెప్పారు. ప్రస్తుతం కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికులు మాత్రమే మిగిలి ఉన్నారని పేర్కొన్నారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతున్నారని, అయితే ఆ నిధులను స్వచ్ఛంద పదవీ విరమణ (÷ఎఖా), బ్యాంకు రుణాల చెల్లింపులకే వినియోగించారని విమర్శించారు. ప్లాంట్ నిర్వహణ, భద్రతా చర్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద బాధితులకు తమ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇచ్చిందని గుర్తు చేసిన జగన్, అదే తరహాలో స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

## విశాఖ స్టీల్‌ను ముంచే కుట్ర చేసిన జగన్

అమరావతి,జూన్ 10:విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరమని ఎంఎస్ఎంఈ, ఎన్నారై శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజధాని అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్ఎంఎస్ 1లో జరిగిన రెండో పేలుడు వల్ల 8 మంది కార్మికులు మృతి చెందారని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ఆరుగురికి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన అలర్ట్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ ఘటనా స్థలానికి వెళ్ళి పర్యవేక్షించారని గుర్తు చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించి.. వారిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ధైర్యం నింపారన్నారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణకు ఉమ్మడి కమిటీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేశాయని చెప్పారు. మృతి చెందిన పర్మనెంట్ ఉద్యోగుల కుటుంబాలకు మొత్తం రూ.2 కోట్ల వరకు ఆర్థిక ప్యాకేజీ అందుతుందని వివరించారు. బాధిత కుటుంబంలో ఒకరికి పర్మనెంట్ ఉద్యోగంతో పాటు పిల్లల ఉచిత చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు కూడా రూ.కోటి వరకు నష్టపరిహారం అందజేస్తామని మంత్రి కొండపల్లి చెప్పారు. బాధిత కుటుంబాలు ప్లాంట్ క్వార్టర్స్‌లోనే శాశ్వతంగా నివసించేలా వసతి కల్పిస్తామన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'శవ రాజకీయం' చేయడం దారుణమన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకు మాత్రమే

ఆదిలాబాద్,జూన్ 10 : తెలంగాణలో పోలీసింగ్ విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇస్తూ డీజీపీ సీవీ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అనే పేరుతో నేరస్తుల పట్ల సానుభూతి ఉండదని, ప్రజలను గౌరవిస్తాం.. కానీ రౌడీలు, గుండాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మావోయిజం పూర్తిగా అంతమైందన్నారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్న సిబ్బందిని కొత్త విభాగాలకు బదిలీ చేస్తూ, వారి సేవలను ఇతర కీలక రంగాల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని డీజీపీ పేర్కొన్నారు. వాటి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూపాలపల్లి, ఏటూరు నాగారం, నర్సంపేట, ఆదిలాబాద్ తదితర అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఉందని ప్రస్తావించారు. గంజాయి సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, రైతుబంధు కూడా నిలిపి వేస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ప్రధాన సవాల్‌గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అద్భుతంగా పనిచేస్తున్నారని డీజీపీ ప్రశంసించారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ సైతం మారాల్సిన అవసరం ఉందని, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇక, ప్రజలకు భరోసా ఇచ్చే పోలీసింగ్ కొనసాగుతుంది. కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు.

## భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి



చెన్నై,జూన్10 దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజాకు సిఎం విజయ్ నివాళి అర్పించారు. భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమిళ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేశారు. అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపకుడు, దిగ్గజ దర్శకుడైన భారతీరాజా తుది వీడ్కోలుకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రభావవంతమైన, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతీరాజా అని కొనియాడింది.

కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను మరియు మరెన్నో ప్రశంసలను ఆయన అందుకున్నారని గుర్తుచేసింది. భారతీయ సినిమాకు ఆయన అందించిన సహకారం అసమానమైనదని, ఒక దర్శకుడిగా ఎన్నో కాలాతీత క్లాసిక్ చిత్రాలను సృష్టించడమే కాకుండా, నటుడిగానూ తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. 2020లో పలువురు నిర్మాతలతో కలిసి భారతీరాజా ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ అసోసియేషన్ స్థిరంగా వృద్ధి చెంది ప్రస్తుతం 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలకు ప్రాతినిధ్యం వహిస్తోందని సంస్థ తెలిపింది.

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper



# ప్రతి నీటి బొట్టును ఒడిసి పడదాం జలధార-జలహారతి

**- సప్లయి ఛానెల్ పూడికతీత పనులకు శ్రీకారం**

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు,కలెక్టర్ లక్ష్మీశ**

ఐ ఎన్ బి టైమ్స్ జి.కొండూరు జూన్ 10 : ప్రతినీటిబొట్టుఅమూల్యంనీటిని ఒడిసి పట్టి జలధారను కాపాడుతూ, జలహారతితో జలమాతకు వందనం చేద్దాం" అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు , జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం పినపాక సప్లయి ఛానెల్ పూడికతీత అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి శ్రీకారం చుట్టారు. తొలుత గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పులివాగు నుంచి పినపాక గంగాదేవి చెరువు వరకు ఉన్న సప్లయి ఛానెల్ ను 1100 మీటర్ల పొడవునా పూడిక తీయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలతో పూడికతీత పనులు సాధ్యం కాని చోట రైతుల భాగస్వామ్యంతో యంత్రాలు పెట్టి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు.నీరు జీవనాధారం, జలధార ప్రకృతికి వరమని అభివర్ణించారు. 'జలహారతి జల సంరక్షణకు మన సంకల్పం' కావాలని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. జలమే జీవం, జల సంరక్షణే ధర్మం అని, ఇది ప్రతి పౌరుని బాధ్యత అని గుర్తుచేశారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. పినపాక సప్లయి ఛానెల్‌లో పేరుకుపోయిన పూడిక తొలగిస్తే ఆయకట్టుకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులు, చెరువులు, కాలువల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని వివరించారు. నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చడమే సీఎంచంద్రబాబులక్ష్యమన్నారు.

ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సంరక్షించాలని కోరారు. జల వనరులను కలుషితం చేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పూడికతీత పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో జలధార కార్యక్రమాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని గ్రామస్తులు తీర్మానించారు. నీటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలోనే స్ఫూర్తిదాయకం: కలెక్టర్ లక్ష్మీశ.పినపాకలో రైతుల భాగస్వామ్యంతో కాల్వ అభివృద్ధి పనులు చేపట్టడం జిల్లాలోనే తొలిసారి అని కలెక్టర్ లక్ష్మీశ ఐఏఎస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు దీనికి చేయూతనిచ్చారని అన్నారు. ఈ పనులు పూర్తయితే చెరువుకు సులభంగా వర్షపు నీటి సరఫరా జరిగి చెరువు సాగు జలాలతో నిండుతుందని, రైతులకు సాగునీటి







అవసరాలు తీరుతాయని పేర్కొన్నారు. భూగర్భ జలాలు కూడా పెరుగుతాయన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు జిల్లాలోనే స్ఫూర్తి దాయకంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడిలో టీడీపీ మండల సమావేశం

**- ఎస్.ఐ.ఆర్ ను పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.**

**-మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**



ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ జూన్ 10:
విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం విజయవాడ రూరల్ తెలుగుదేశం మండల పార్టీ సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్)పై నిర్వహించిన అవగాహన సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రతి బూత్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించాలని బీఎల్ఏ-2లకు సూచించారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయించి, మరణించిన, వలస వెళ్లిన వారి పేర్లు తొలగించాలన్నారు. దొంగ ఓట్లు, తప్పుడు నమోదులు లేకుండా పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించాలని కోరారు.

బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో పనిచేసి ఎస్.ఐ.ఆర్ 100% పూర్తి చేయాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే ఎన్నికల్లో విజయం సులువుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండలంలోని అభివృద్ధి, సంక్షేమ పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ, ఫారం-6, 7, 8ల వినియోగంపై వివరించారు. అనంతరం మండలంలో పార్టీ బలోపేతంపై నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.కంచికచర్లలో ా×= సమగ్ర సవరణ వర్క్‌షాప్..

తంగిరాల సౌమ్యక్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశం

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల, జూన్ 10: కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో బుధవారం నాడు ఎన్నికల సమగ్ర సవరణ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య వర్క్‌షాప్‌లో పాల్గొని, ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి, మార్పిడి చెందిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అన్ని స్థాయిల్లో సమన్వయం అవసరమని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ల హక్కులను సమర్థించడం,

ప్రతి అర్హులైన పౌరుడూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం అనేవి ప్రధాన లక్ష్యాలుగా ఉన్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, తెదేపా నేతలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్లలో SIR సమగ్ర సవరణ వర్క్‌షాప్..తంగిరాల సౌమ్య

**క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశం**





ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల, జూన్ 10: కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో బుధవారం నాడు ఎన్నికల సమగ్ర సవరణ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య వర్క్‌షాప్‌లో పాల్గొని, ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి, మార్పిడి చెందిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అన్ని స్థాయిల్లో సమన్వయం అవసరమని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ల హక్కులను సమర్థించడం,

ప్రతి అర్హులైన పౌరుడూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం అనేవి ప్రధాన లక్ష్యాలుగా ఉన్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, తెదేపా నేతలు,కార్యకర్తల ు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం

**...మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు**



ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్ 10:
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తోందని,గతంలో నిర్లక్ష్యానికి గురైన అమరావతి రాజధానికి మళ్లీ జీవం పోసి,ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే మహత్తర కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేస్తోందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు తెలిపారు.అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని,ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.రాజధాని నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతుండటం రాష్ట్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపుతోందన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలు,ఉపాధి అవకాశాలు పెరిగి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుందని అభిప్రాయపడ్డారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రహదారులు,జాతీయ రహదారులు,వంతెనలు,ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్ల నిర్మాణం,మరమ్మతు పనులు వేగంగా సాగుతుండటంతో ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీటి సరఫరా కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో జీవన ప్రమాణాలను పెంచేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు.పేదలు, ృద్ధులు,వికలాంగులు,వితంతువులకు అండగా నిలుస్తూ ఎన్టీఆర్ ఫించన్ పథకం ద్వారా సామాజిక భద్రతను మరింత బలోపేతం చేసిందన్నారు.రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసాను కల్పిస్తోందని చెప్పారు.అదే విధంగా ప్రజలపై భారం తగ్గించేలా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టి ప్రజాహిత నిర్ణయాలను అమలు చేస్తోందని వెల్లడించారు

.అభివృద్ధి -- సంక్షేమం అనే రెండు చక్రాలపై కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందని యాగంటి పేర్కొన్నారు. పారదర్శక పాలన,ప్రజా సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధి,అ మరావతి నిర్మాణం వంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును సుసంపన్నంగా మార్చనున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు.అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు

**నెహ్రూ రికార్డును తిరగరాసిని మోడీ**



న్యూఢిల్లీ,జూన్10 నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెసేతర పార్టీ తరఫున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా పదేళ్లు పనిచేసి రికార్డు సాధించిన మోదీ.. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. ఈ రకంగా ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును నేటితో మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. బుధవారం తో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు వరుసగా 4,398 రోజులు పని చేశారు. ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం భారత ప్రధానిగా కొనసాగిన వారి జాబితాలో ఇందిరాగాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు పదవిలో ఉన్నారు.

## ప్రధాని మోడీ సరికొత్త రికార్డు



కరీంనగర్,జూన్10 భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు

# ఆల్ఫా టీజర్ విడుదల

భారీ యాక్షన్ సీన్స్‌తో కొత్తగా ఆలియా భట్ యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌÷ట్లు, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది.



మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది

## రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ.440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ.332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ.108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటప్రస్థానం ఒక అద్భుతం. ఆయన జన్మదినం సందర్భంగా చిత్ర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగుతున్న బాలయ్య కెరీర్‌లో ఎన్నెన్నో అపూర్వ విజయాలు, మరెవరికీ సాధ్యంకాని రికార్డులు. వసూళ్ల పరంగానే కాదు, థియేటర్లలో అత్యధిక రోజులు ప్రదర్శించబడిన సినిమా కూడా బాలయ్య పేరుతోనే ఉంది. బాలకృష్ణ పని అయిపోయింది అని విమర్శకులు భావించిన ప్రతిసారీ మాస్ కంబ్యాక్ ఇవ్వడమే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త రికార్డులతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఐదవ కుమారుడిగా 1960 జూన్ 10న బాలకృష్ణ జన్మించారు. తండ్రి నేర్పిన అపారమైన వృత్తి నిబద్ధత, క్రమశిక్షణ, తల్లి బసవరామతారకం అందించిన ప్రేమానురాగాలు బాలయ్యను ఒక విలక్షణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాయి. ఓవైపు బడిలో పాఠాలు చదువుకుంటూనే 1974లో ఎన్టీఆర్ నటించిన తాతమ్మకల సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయ్యాడు బాలయ్య. అనురాగదేవత, సింహం నవ్వింది, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర' వంటి చిత్రాలలో తండ్రి న్టీఆర్ తో కలిసి నటించి మెప్పించాడు





# దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదల

## చిత్ర వర్గాల్లో బలమైన టాక్

కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బడ్జెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, మేకర్స్ సరైన సమయాన్ని ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర పెద్ద సినిమాల విడుదలలు, పాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విడుదలను వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా
## పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట ప్రకృతిని




ప్రేమించడం..అనుభవించడం..ఆస్వాదించడం..ఆనందించడం అందరికీ తెలుసు. కాన ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు – ఆనందాలు, బాధలు – భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు. 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. అప్పటివరకు కేవలం స్టూడియో సెట్టింగులకే పరిమితమైన తమిళ సినిమాను నిజమైన పల్లెటూరి లొకేషన్లలోకి తీసుకెళ్లి సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. ఎలాంటి మేకప్ లేకుండా హీరోలను చూపించడం, ఎలాంటి అదనపు సొగసుల జోలికి వెళ్లకుండా సహజంగా ఉన్న అమ్మాయిలను హీరోయిన్లుగా పరిచయం చేయడంతో అప్పటి సినీ సంప్రదాయాలను తిరగరాశారు. కేవలం గ్రామీణ చిత్రాలకే పరిమితం కాకుండా, 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో ఎర్ర గులాబీలు) వంటి సైకో థ్రిల్లర్ చిత్రాలతో తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగులో ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' (1981) చిత్రం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన తీసిన 'వేదం పుదిదు' సినిమా సమాజంలో పెద్ద చర్చకు దారితీసింది. రాధిక, రాధ, రేవతి, కార్తీక్, విజయశాంతి వంటి ఎందరో నటీనటులను ఆయనే వెండితెరకు పరిచయం చేశారు. భారతీరాజా ప్రతిభకు ఎన్నో అవార్డులు దాసోహమన్నాయి.